
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 8 ఏప్రిల్ 2023



సీపీ ఆదేశాల మేరకు ఎంపీపీ ఇంట్లో పోలీసుల ఆరా

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ఎంపీపీ బద్దిపడగా కృష్ణారెడ్డి బెక్కల్ తోర్నాల ఎంపీటీసీ ఆకుల యాదగిరి దగ్గర గన్ను ఉన్నదని సోషల్ మీడియాలో, పత్రికలలో వార్తలు రావడంతో సిద్దిపేట సీపీ స్పందించారు. గన్ను కోసం ఆరా తీయాలని చేర్యాల, మద్దూరు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి, మద్దూరు ఎస్సై నారాయణ ఎంపీపీ ఇంట్లో గన్ను కోసం ఆరా తీశారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ మాట్లాడుతూ మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిపై సోషల్ మీడియాలో పత్రికలలో వచ్చిన వార్తలపై సిద్దిపేట సీపీ ఆదేశాల మేరకు ఎంపీపీ ఇంట్లో గన్ను కోసం ఆరా తీసినట్లు తెలిపారు ఎంపీపీ ఇంట్లో హేర్‌గన్ తప్ప ఇతర ఏ గన్ను లేదని తెలిపారు. హెయిర్ గన్‌కు ఎలాంటి లైసెన్సు అవసరం లేదని తెలిపారు. ఆరు సంవత్సరాల క్రితం తన మిత్రుడు హైదరాబాద్ ఏపస్ కాంట్రాక్టర్ దగ్గర ఉన్న లైసెన్సు గన్నుతో ఫొటో కోసం గన్ను పట్టుకొని ఫొటో దిగినట్లు తెలిపారు. కాంట్రాక్టర్‌ను విచారణ చేయగా ఆ గన్ను కాంట్రాక్టర్ దేనని తేలిందన్నారు. నిజమైన గన్నులుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



వడ్డీ లేని రుణ పత్రాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులో డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాల పత్రాలను మహిళలకు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామ సంఘాలకు చెందిన వీఓఏలు, సమైక్య అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి,ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, మండల కోఆప్షన్ రహీం పాషా, ఏపీఎం ఆంజనేయులు, సీసీ మల్లేశం,వీఓఏలు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య



నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఆర్థిక ఇబ్బందులు భరించలేక మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ పట్టణానికి చెందిన తుమ్మల రాజమణి (49) మహిళ ఆర్థిక ఇబ్బందులు భరించలేక తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుమారుడు మధు ప్రతిరోజు మాదిరిగానే రాజమణికి ఫోన్ చేయగా శుక్రవారం ఉదయం నుండి సమాధానం రాకపోవడంతో మధు స్నేహితులకు ఫోన్ చేసి అమ్మ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. స్నేహితులు వెళ్లి చూసేసరికి ఉరి వేసుకుని మృతి చెందినట్లు మధుకు సమాచారాన్ని అందించారు. మధు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఏఎస్ఐ సాయిలు తెలిపారు.

నీట మునిగి మహిళ మృతి

నవతెలంగాణ -పాపన్నపేట

ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని పొడ్చన్ పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన బైండ్ల లక్ష్మీ (57) భర్త కొన్నేళ్ల క్రితం మరణించగా కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్న సమయంలో కట్టెల మోపు కోసం వెళ్లింది. తిరిగి వస్తుండగా చేతులు, కాళ్లు శుభ్రం చేసుకోవడానికి గ్రామ శివారులో ఉన్న మల్ చెరువు వద్దకు వెళ్లింది. కాలు జారడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి పోయింది. రాత్రి అయినా తిరిగి రాకపోయే సరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు. బంధువుల వద్దకు వెళ్లిందేమో అని అనుకున్నారు. తిరిగి శుక్రవారం ఉదయం వెతుకుతుండగా గ్రామ శివారులోని మల్ చెరువులో నీటిలో తేలియాడుతున్న మృతదేహం కనిపించింది. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



నవ తెలంగాణ- గజ్వేల్

రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. రైతులకు రైతు బీమా, రైతు పెట్టుబడి, రుణమాఫీ తదితర పథకాలతో ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నామన్నారు. 2023లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్‌పూర్ గ్రామంలో ఆల్ కైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఆల్ కైర్ సొసైటీ వారు మానవత్వంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజేశ్వర్ రెడ్డి ఉపసర్పంచ్ శ్రీధర్ ఆల్ కైర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బర్ ఎండి ఉస్మాం కారం అల్తాఫ్ ఆసిఫ్ ఇమాన్ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

వైశ్య భవనంలో అన్నపూర్ణ పథకం కింద చకిలం మమ్మయ్య పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో 10 మందికి 10 కిలోల బియ్యం చొప్పున, పెన్షన్ పథకం కింద10 మందికి 300 రూపాయలు చొప్పున కొర్తివాడ లక్ష్మణ్ సహకారంతో ఇవ్వడం జరిగిందని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మాంకాళ నవీన్ కుమార్, వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, మంకాల సుప్రియ, జూలూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

సీఎం సహాయ నిధి పేదలకు వరం అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు. శుక్రవారం రోజున కొండపాక మండలం లకుడారం గ్రామానికి చెందిన కాయితి స్వామికి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కానుగుల చంద్రం పత్తిరి రాము పత్తిరి స్వామి మీరుగోజి కరుణాకర్ చిరవైన ప్రదీప్ రజక సంఘం మండల గౌరవ అధ్యక్షులు రాచకొండ మైపాల్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు పరిశోధనలపై

ఆసక్తి పెంచడమే లక్ష్యం

నవ తెలంగాణ-సిద్దిపేట

పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు ప్రతి మీటింగ్‌లో చెప్పే మాట. ఇందుకు అనుగుణంగానే ఆరోగ్య పరిరక్షణ, ప్రయోగాత్మక పరికరాలను అభివృద్ధి చేసుకునేందుకు మంత్రి ప్రత్యేక చొరవతో సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ మంజూరైంది. వైద్య విద్యార్థులు పాఠాలకే పరిమితం కాకుండా, పరిశోధనలపై ఆసక్తి పెంపు చేయడమే దీని లక్ష్యమని భావించి మంత్రి ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేయించారు. వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ మంజూరు విషయంపై మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు తొలి విడతగా రూ.2.5 కోట్లు కేటాయింపు చేసినట్లు, ప్రభుత్వ వైద్య కళాశాలలో పరిశోధనలకు ఊతమిచ్చేలా దోహద పడనున్నది. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 35 విభాగాలు ఉంటాయి. వాటిలో పరిశోధన ఏదైనా చేయాలంటే ఈ రీసెర్చ్ యూనిట్ ఉపయోగించుకుంటారు. ఇందులో పరిశోధనలకు అవసరమైన అన్నీ రకాల ఆధునాతన యంత్ర పరికరాలు ఉంటాయి. మెడికల్ కళాశాలలో చేసిన పరిశోధన ఫలితాలను పబ్లికేషన్ కు పంపుతారు. వాటిల్లో ప్రచురితమైతే అటు పరిశోధన చేసిన విద్యార్థికీ, ఇటు ఆ వైద్య కళాశాలకు పేరు వస్తుందని వైద్య ఉన్నతాధికార వర్గాలు వెల్లడించాయి.

- సిద్దిపేట మెడికల్ కళాశాలకు మల్టీ డిసిప్లనరీ రీసెర్చ్ యూనిట్
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్‌రావు కృషితో యూనిట్



మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ పనులు

- వ్యాపార నిబంధనలను అనుసరించి వైద్య సంబంధమైన ప్రయోగాలను చేయడం
- మెడికల్ కళాశాల పరిశోధన కేంద్రంతో కలిసి బహుళ పరిశోధనలు జరపడం
- మెడికల్ కళాశాలలో పరిశోధన వాతావరణాన్ని పెంపొందించడం, పరిశోధనలను ప్రోత్సహించడం
- మెడికల్ కళాశాలలో పరిశోధనకు నిరోధకంగా మారిన మౌలిక సదుపాయాలను సమకూర్చడం
- రుజువులతో కూడిన వైద్య సేవలనను ప్రజలకు అందించడం
- వైద్య రంగంలో పరిశోధన కార్యక్రమాల్లో మానవ వనరుల ప్రాధాన్యతను పెంచడం

ఏంఆర్‌యూ ముఖ్యమైన విధులు

- మెడికల్ కళాశాలలో నాణ్యమైన పరిశోధనలను ప్రోత్సహించడం, ప్రచారం కల్పించడం
- స్థానిక పరిశోధన సలహా మండలిని ఏర్పాటు చేసి, రాష్ట్ర వైద్య వ్యవస్థ అధికారుల సహకారంతో పరిశోధన ప్రాధాన్యత అంశాలను, ప్రాజెక్టులను గుర్తించడం
- లోకల్ అడ్వైజరీ కమిటీ సూచించిన సంక్రమించని వ్యాధులను, అవసరమైన ఇతర వ్యాధుల గురించి పరిశోధనలు చేయడం
- పరిశోధనలు నిర్వహించడానికి 5 సంవత్సర కాలానికి ప్రభుత్వం రూ.5 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నది
- ఈ నిధులను సివిల్ నిర్మాణాలు, పరికరాల కొనుగోలు, జీతాలు, శిక్షణ కార్యక్రమం నిర్వహణకు వినియోగిస్తారు
- సివిల్ నిర్మాణాలకు రూ.25 లక్షలు, పరికరాల కొనుగోలు రూ.2 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది

నిరుపేదలకు ప్రజాహిత ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ రాయపోల్

నిరుపేద కుటుంబాలకు ప్రజాహిత ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సంఘం సుజాత గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకొని ఆమెకు నిత్యావసర సరుకులు, 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడం కోసం ప్రజాహిత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ ఆసుపత్రులను మెరుగుపరచడం జరుగుతున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. క్యాన్సర్ వ్యాధి పెట్ల అప్రమత్తంగా ఉంటూ వైద్యుల సూచన మేరకు జాగ్రత్తలు తీసుకుంటే జబ్బును నయం చేయవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసం నరసింహారెడ్డి, జనార్దన్ రెడ్డి, చింతకింది మంజూర్, అర్జున్, సాయిలు, యూత్ నాయకులు విష్ణు, నవీన్, కుమార్ ,ప్రవీణ్, ప్రశాంత్, షాదుల్, నవీన్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ హవేలి ఘనాపూర్

పెద్దమ్మతల్లి దయతో ప్రజలు సం తోషంగా ఉండాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కోరారు. హవేళి ఘనాపూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో శుక్రవారం పెద్దమ్మతల్లి బోనాల పండుగ నిర్వహించా రు. మహిళలతో కలిసి అమ్మవారికి ఎమ్మెల్యే బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారు మహిమగల దేవత అని, ఆమె దయతో అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. పెద్దమ్మతల్లి దీవెనలతో పాడి పంటలతో రైతులు అభివృద్ధి చెందాలని కోరారు.అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొగ్గుల రాములు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చెన్నా గౌడ్, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, మెదక్ ఏఎంసీ డైరెక్టర్ సాప సాయిలు, శమ్నాపూర్ సర్పంచ్ లింగం, నాయకులు బాలరాజ్,రవీందర్ గౌడ్, మేకల సాయిలు, నరేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి,సిద్ది రెడ్డి, శ్రీనివాస్,రమేష్, ఫుల్ సింగ్,రవి,ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఆరోగ్యం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, పరిసరాలు బాగుంటే మన ఆరోగ్యం బాగుంటుందని పెద్ద చికోడ్ ఎంపీటీసీ లచ్చుమ్మగారి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద చికోడ్ ఎంపీటీసీ లచ్చుమ్మగారి రాం రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తితో చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యానికి తగిన అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడితే అనారోగ్య పాలవ్వడమే కాకా చేతిలో చిల్లి గవ్వ లేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో నయం చేసుకోలేని దుర్భర దుస్థితికి కుటుంబానికి ఏర్పడుతుందని వివరించారు. గ్రామీణ వాతావరణం దేవుడిచ్చిన వరమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. కరోనా కాలం మనకు ఎన్నో నేర్పిందని, పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన వారంతా పల్లెల్లోకి వలస బాట పట్టారన్నారన్నారు. సహజ సిద్ధంగా దొరికే ఫుడ్ ను తీసుకుంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా సూచించారు. ఉప సర్పంచ్ బొందనగారి సుజాత, వార్డు సభ్యులు గడ్డం శ్రీనివాస్, ఆకారం మహిపాల్, మాజీ సర్పంచ్ పోగుల ప్రతాప్, ఏఎన్ ఎంలు ఆస పద్మ, కవిత, ఆశా వర్కర్లు జయమ్మ, కనకవ్వ గ్రామస్తులు మాడ ఆంజనేయులు, భీమ్ రాజ్, పెంటం స్వామి, పెద్దమాతరి రాజయ్య తదితులున్నారు.

రెడ్డి కార్పొరేషన్ సాదన కోసం 11 న నిరసన దీక్ష



నవ తెలంగాణ-మెదక్‌డెస్క్

రెడ్డి కార్పొరేషన్ సాధనకై ఈనెల 11న నిరాహార దీక్ష చేయనున్నట్లు జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు శుక్రవారం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి నాలుగు సంవత్సరాలు గడినా నేటి వరకు అమలు చేయడం లేదన్నారు. కేవలం ఎన్నికల్లో రెడ్డిల ఓట్ల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం మాట్లాడుతునట్లు కనబడుతుందన్నారు. రెడ్డిలలో అనేక మంది నిరుపేదలు కనిసం రెండు పూటల తిండి తీనలేని పరిస్థితిలో జీవనం గడుపుతున్నారన్నారు. ఆర్థిక స్థితిగతులు సరిగా లేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రెడ్డిల కు అందని ద్రాక్షలగా మారాయని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో ఈ నెల 11న జరిగే నిరసన దీక్షతోనైనా ఆలోచిస్తుందని ఆకాంక్షించారు. రెడ్డిలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా రెడ్డి జె ఎ సి గౌరవ అధ్యక్షులు మారెడ్డి రాంలింగా రెడ్డి ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణు వర్ధన్‌రెడ్డి చెన్నడి సుధాకర్ రెడ్డి ఇమ్మడి వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి గూడ మహేందర్ రెడ్డి, జిల్లా మహిళ విభాగాం అధ్యక్షురాలు కెసిరెడ్డి శశికల రెడ్డి హను0డ్ల లక్ష్మరెడ్డి అరుణ రెడ్డి ఉమారెడ్డి తిరుమల రెడ్డి పద్మ రెడ్డి విజయరెడ్డి ముక్కిస తీరుపతి రెడ్డి సిద్దా రెడ్డి కొండపాకా మండల రెడ్డి జె ఎ సి అధ్యక్షులు రాం చెంద్ర రెడ్డి గాల్ రెడ్డి నర్సింహ రెడ్డి రాం రెడ్డి పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-కల్హేర్

మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పూలే, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర ప్రారంభించామన్నారు. శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింలు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాంపేట బాచేపల్లి మాస సన్ పల్లి కల్హేర్ కృష్ణాపూర్ అల్లికానిపల్లి మీరాన్పేట్ రాపర్తి మార్డి ఖానాపూర్, మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధనకు యువత నడుం బిగించాలన్నారు. భారత రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అంశాలను ప్రజలకు వివరిస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని మూల సూత్రాలను తొలగిస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే దళిత గిరిజనులు, మైనార్టీలపై దాడులు పెరిగి పోయాయని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా చేయడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై మనువాదులు దాడులు చేస్తున్నారని రాజ్యాంగం



స్థానంలో మనుస్మృతిని తేవాలని కుట్రలు చేస్తున్నారన్నారు. మనువాదాన్ని మట్టు పెట్టేందుకు మహా ఉద్యమం నిర్వహించాలని అన్నారు. కెపిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నరసింహులు, సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్. కల్హేర్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, గణపతి, బాబురావు, ఎల్లన్న, గాబ్రియేలు, భీమన్న, ఆశోక్, గంగారం, సుధాకర్, రాజ్‌కుమార్, సంజీవ్, పొట్టి ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

నవ తెలంగాణ - సిద్దిపేట, ప్రజ్ఞాపూర్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న బండి సంజయ్ రంగధాంపల్లి చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై బండి సంజయ్‌కి పూల మాలలు, శాలువాలతో సత్కరించి ఘనస్వాతం పలికారు. ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై సెట్టింగ్ జడ్జితో విచారం జరిపించాలన్నారు. కేటీఆర్‌ను వెంటనే బర్త రఫ్ చేయాలన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ మూలంగా రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి భవిష్యత్తు ముఖ్యమా... నీ కొడుకు కేటీఆర్ ముఖ్యమా అని ప్రశ్నించారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. జైలు తమకు కొత్త కాదని, జైలుకు వెళ్లడానికి భయపడమని అన్నారు. జిల్లా కేంద్రాలలో నిరుద్యోగ మార్చ్‌ను చేపడతామని అన్నారు. గతంలో వేసిన నోటిఫికేషన్‌లలో ఒక్కటీ సరిగా వేయలేదన్నారు. ఆ తప్పు కూడా బండి సంజయ్‌దని అనడం ఎంతవరకు సమంజసమన్నారు. కావాలని తప్పు చేస్తారు.. తమది తప్పంటారు అని అన్నారు. కేసీఆర్ ప్రగతిభవన్ నుంచి బయటకు రాడని, తన గ్లామర్ దెబ్బ తింటుందని, కేటీఆర్ ఏం మాట్లాడుతాడో తెలియదని అన్నారు. కుటుంబం చేతిలో రాజ్యం ఉందని.. దాన్ని కాపాడడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తు కోసం తాము కొట్లాడుతుంటే... అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. వచ్చే ఐదారు నెలలలు ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ప్రిపేర్ అయి ఉన్నామని తెలిపారు. జైలుకు పోవడానికి భయపడమన్నారు. పేపర్ లీకేజీపై సీఎం కేసీఆర్ ఇంతవరకు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. అగ్గిపెట్టె మంత్రి మూలంగానే తెలంగాణ ఉద్యమంలో 1400 మంది యువకులు బలిదానమయ్యారని తెలిపారు. ఆయన రెచ్చగొట్టడం మూలంగానే ఆత్మ బలిదానాలు జరిగాయన్నారు. ఆయనపై మర్డర్ కేసు పెట్టాలన్నారు. సీఎం కేసీఆర్ కేటీఆర్‌ను సీఎంగా ప్రకటించగానే ముందుగా ఆయనే ఆ పార్టీ నుంచి జంపుజలాని అవుతాడన్నారు. తనపై పీడీయాక్ట్ పెట్టాలని అంటున్నారని, ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీలో హరీష్ అనే విద్యార్థికి అన్యాయం జరగవద్దని తెలిపారు. ఇంతకు ఫోన్ పరీక్ష సెంటర్లోకి ఎలా వెళ్లింది? ఇది పోలీసుల వైఫల్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనుల ప్రారంభానికి హైదరాబాద్‌కు వస్తున్నారని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి నాయకులు పేర్ల శ్రీనివాస్, ఎల్లు రాంరెడ్డి, ఆకుల నరేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, బండారి మహేష్, మనోహర్ యాదవ్, గుర్రం శ్రీధర్, చెక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.



సహకరించిన వారందరికి ధన్యవాదాలు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవ తెలంగాణ - సిద్దిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాలు జిల్లా కేంద్రంలో నిర్వహించామని, సహకరించిన వారందరికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతంగా 3 రోజుల పాటు సాగాయన్నారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం కావడానికి సహకరించిన విద్యావేత్తలకు, ప్రైవేట్ విద్యాలయాల యాజమాన్యాలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, సామాజిక నాయకులకు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులకు, మూడు రోజులపాటు ఇక్కడ ఉండి సేవలు అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్, ఉపాధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్, నాచారం శేఖర్, చెప్యాల సంతోష్ నాయకులు రోహిత్, ఆంజనేయులు, శివారెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్ ముట్టడి జయప్రదం చేయండి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఈ నెల 10న జరగబోయే చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరస రవీందర్ ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం దుబ్బాక మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలన్నారు. కొత్త బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సి కేసును సిబిఐ కి అప్పగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ చేపట్టిన చలో కలెక్టర్ ముట్టడికి ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు. ఇలాంటి పేపర్ లీకేజీలు పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన లు చేపడుతామని హెచ్చరించారు. దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ అనాజీపూర్ సంజీవ్, ఉపాధ్యక్షులు జీడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, కోశాధికారి ఎడ్ల శంకర్, బివిఎఫ్ కన్వీనర్ శ్రీరాములు సుధాకర్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు తిరుమలాపూర్ నల్క నర్సింలు, అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షులు గడ్డం యాదగిరి తదితరులున్నారు.

స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్న పత్రాల లీక్

ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకుల అండదండలతో రాష్ట్రంలో బీజేపీ రాష్ట్రాధ్యక్షులు బండి సంజయ్ తన స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నా పత్రాలను లీక్ చేసి అమాయకులైన విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పేపర్ లీకేజ్ కుట్రలో బండి హస్తం ఉండటంతో జైలుకు వెళ్లారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని నిరుద్యోగ యువతతో చెలగాటమాడుతున్నారన్నారు. నిరుద్యోగ యువత బీజేపీ అరాచకాలను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికార దాహానికి ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యమన్నారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నవ తెలంగాణ - దౌల్తాబాద్

సిద్దిపేటలో శనివారం రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని రెడ్డి రాష్ట్ర కో ఆర్డినేటర్ ధన్యాకుల భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 2018 ఎలక్షన్ మేనిఫెస్టోలో రెడ్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సిద్దిపేట పట్టణంలో బైరి అంజయ్య గార్డెన్ పొన్నాల బైపాస్ రోడ్డులో రెడ్డి ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. రూ.2 వేల కోట్లతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సభ ద్వారా భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు .


గ్రామాలలో బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎంపిక



నవతెలంగాణ-తొగుట

సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట, ఘనపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధిం చడంతోపాటు ప్రజలు కన్న కలలను సాకారం చేస్తు న్న ఘనత సీఎం కేసీఆర్ కె దక్కుతుందన్నారు. తెలంగాణ సాధించుకునే వరకు అభివృద్ధి సంక్షే మంలో రాష్ట్రం ఎంతో నిర్లక్ష్యానికి గురైందని, నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని తెలిపారు. ఎల్లారెడ్డి పేట, ఘనపూర్ గ్రామాలు మొదటి నుండి బీఆర్ఎస్ కు అండగా నిలుస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో తృటిలో ఓటమి పాలయ్యామని, నేడు పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఎల్లారెడ్డిపేటలో బూత్ అధ్యక్షులుగా కనికి బయన్న, భాస్కర్, మన్నె కనకరాజు, సోషల్ మీడియా కన్వీనర్లు గా బుర్ర ఎల్లాగౌడ్, మన్నె బలరాజులను, ఘనపూర్ లో బూత్ కన్వీనర్లు గా మరుపల్లి మల్లేశం గౌడ్, యాటెల్లి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా చెన్నారెడ్డి, రాజిరెడ్డి లను ఎన్నుకున్నారు.100 ఓట్లకు ఒక ఇంఛార్జీలను ఎన్నుకున్నారు.వీరికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్య క్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, ఎంపీటీసీలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మాజీ పార్టీ మండల అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షుడు మాదా సు అరుణ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంక ట్, అక్కం స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నందా రం నరేందర్ గౌడ్, కొమ్ము కిషన్, నాయకులు బుర్ర నర్సింలు, వేముల యాదగిరి, గంట రవీందర్, దేవు నూరి పోచయ్య, కొమ్ము రాజశేఖర్, యాటెల్లి రాజు,కుమారస్వామి,ఉప్పునూతల రామస్వామి, మోహినోద్దీన్, కుంభాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శనివారం 08 ఏప్రిల్ 2023



జగదీశ్వర్ స్వామికి ఉగాది నంది పురస్కారం

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండలంలోని రుద్రారం శివారులో గల స్వయంభూ శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దేవస్థాన అర్చకులు జగదీశ్వర్ స్వామికి ఉగాది నంది పురస్కారం వరించింది. హైదరాబాదులో చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో శిఖరం ఆర్ట్ క్రియేటర్స్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కార మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అర్చకులు ఎం జగదీశ్వర్ స్వామికి ఉగాది నంది అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు జగదీశ్వర్ స్వామి మాట్లాడుతూ.. ఉగాది నంది అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తి భావంతో వచ్చి వెళ్లిపోయే విధంగా చూస్తానన్నారు. అర్చకులు జగదీశ్వర్ స్వామికి అవార్డు రావడం పట్ల దేవాలయం ఈవో మోహన్ రెడ్డి తోటి అర్చకులు. సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సంత్ గురు రవిదాస్ బోధనలు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-రామచంద్రాపురం



సమాజంలో అసమానతలు తొలగించడానికి సంత్ గురు రవిదాస్ చేసిన బోధనలు స్ఫూర్తిదాయకంగా నిలిచా యని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల సంత్ శ్రీ గురు రవిదాస్ దేవాలయం 17వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో మోచి కులస్తుల కోసం సామాజిక భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎల్ఐజి కాలనీలో విద్యా భారతి పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, పృథ్వీరాజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ వింగ్ ఆధ్వర్యంలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం ఆన్‌లైన్ ఇంటర్నేషనల్ జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో పని చేయడానికి, తమ కెరీర్‌ని మార్చుకోవాలనుకునే నిరుద్యోగ యువత/ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైమ్ హెల్త్ కేర్ గ్రూప్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ హాస్పిటల్స్, ఎంసి డోనాల్డ్స్, ఎమిరేట్ ట్రాన్స్‌పోర్ట్స్, క్యాపిటల్ నర్స్, ప్రైయిమ్స్, ఖాన్‌సాహెబ్, డిపి వరల్డ్, పర్దామన్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయ న్నారు. ఈ ఉద్యోగాలకు ఐటీఐ, పాల్‌టెక్నిక్, ప్రొఫెషనల్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 9వరకు https://www.kaushalmahotsav.nsdcdigital.org/International/Candidate వెబ్‌సైట్‌లోరిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

కాలుష్య పరిశ్రమ మాకొద్దు

- వాటర్‌ప్లాంట్ పేరు చెప్పి.. పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారని ఆగ్రహం
- పరిశ్రమ ఎదుట పలు గ్రామాల ప్రజల ఆందోళన
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా
- నిర్మాణం ఆపే వరకూ మీతోనే ఉంటా..
- బాధితులకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ



నవతెలంగాణ-హత్నూర

కాలుష్యం వెదజల్లే పరిశ్రమ మాకొద్దంటూ మండల పరిధిలోని వడ్డేపల్లి, సదుల్లా నగర్, కోనంపేట, ఎల్లమ్మ గూడెం, చింతల్ చెరువు గ్రామాల ప్రజలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట టెంటు వేసుకొని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ కడుతున్నామని చుట్టు పక్కల గ్రామస్తులను నమ్మించి పొగ గొట్టాలు రియాక్టర్లతో సురభి ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పరిశ్రమను పెద్ద ఎత్తున నిర్మాణం చేస్తున్నారన్నారు. దీంతో ఈ పరిశ్రమ వల్ల వచ్చే కాలుష్యంతో పంట పొలాలు, తాగే నీరు పూర్తి కలుషితమై ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పరిశ్రమను వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడమని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారన్నారు. కెమికల్ పరిశ్రమ నిలుపుదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి.. పరిశ్రమ ఆపే వరకు మీ వెంటే ఉంటానని భరోసా ఇచ్చారు. పరిశ్రమ నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి పర్మిషన్లు లేవని.. కేవలం ప్రహరీ నిర్మాణానికి పర్మిషనే ఉందన్నారు. అంతేకాకుండా తుర్కల ఖానాపూర్ శివారులో మరో 12 ఎకరాలు తీసుకుని పరిశ్రమ నిర్మించాలనే ఆలోచన వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి జెడ్పిటిసి అంజనేయులు ఎంపీపీ వావిలాల నరసింహులు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌లు దుర్గారెడ్డి, దామోదర్, గ్రామ పెద్దలు అంజ నేయులు హనుమంతరావు గోవర్ధన్ రావు శ్రీనివాస్ రావు వెంకట్రావురెడ్డి, జాగృతి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ రావు, స్థా నిక సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, ముక్క గళ్ళ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, రామ చంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రేజింతల్ పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవాకం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య జాగ్రత్తల పట్ల హెచ్ఎం సఫియా సుల్తానా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పండ్లు, కూరగాయలు, పాలు లాంటి వాటిని అధికంగా తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నటరాజ్, జ్యోతి, పత్రిక రిపోర్టర్ సిద్దు, విద్యార్థులు ఉన్నారు.



ఘనంగా తలేల్మా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

- హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని తాలెల్మా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు గంగాధర్ అశోక్ జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం గ్రామంలో అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆయనను గజమాలతో సన్మానించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేయించి ఆయనకు తినిపించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తాలేల్మ గ్రామ ప్రజలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-జోగిపేట

పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన కరెంటు షాక్‌కు సంబంధించిన కొండ్లను వైర్ల నుంచి తొలగిస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై రైతు మృతి చెందాడు. ఈ ఘటన అందోల్ మండల పరిధిలోని కొడేకల్ గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి రాములు(36) జొన్న పంటను అడవి పందుల నుంచి రక్షించడం కోసం రాత్రిపూట కరెంటు షాక్‌ను ఏర్పాటు చేశాడు. అయితే శుక్రవారం ఉదయం ఆ కరెంటు కొండ్లను తీయబోతుండగా.. ఒక వైరు రాకపోవడంతో మరొక వైరు కాలుకు తగిలి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్సై సామ్య నాయక్ తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పద్మా నరసింహారెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు







నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో గల 'న్యూ బేతేస్తా గ్రేస్ మినిస్ట్రీస్' చర్చిలో జరిపిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి పాల్గొని ప్రతీ ఒక్కరికీ పండ్ల రసాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శంకర్, నర్సింహా, జైపాల్, రాజు, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలో పరిధిలోని హద్నూర్, న్యాల్‌కల్, చాల్కి, రత్నాపూర్, మామిడ్గి, కలబేమల్, చీకుర్తి, మిర్జాపూర్ (బి) గ్రామాల్లో గల మెథడిస్ట్ చర్చిలలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ పాల్గొని.. రూ.15,000 విలువ కలిగిన ఫ్రూట్ సలాడ్‌ను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘస్తులు మాట్లాడుతూ.. దేవుని ఆరాధనతో ఏసుక్రీస్తు సిలువపై ఏడు మాటల గురించి అద్భుతమైన వాక్య సందేశం అందించారు. ఈ వేడుకల్లో హద్నూర్ చర్చ్ పాస్టర్లు రాజారావు, ప్రోగ్రాం ఇన్చార్జి ప్రణీత్, సంఘ పెద్దలు స్వామి దాస్, దేవప్ప, నర్సింలు, సంఘస్తులు భక్తులు పాల్గొన్నారు.





సంగారెడ్డి : గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని సంగారెడ్డి మెథడిస్ట్ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ విజయ్ రావు మాట్లాడుతూ.. సర్వ మానవాళి రక్షణ నిమిత్తమై లోక పాపము అంతటిని తనపై వేసుకొని మరణాన్ని గెలిచి పాప విముక్తికి క్రైస్తవుల్లో ఏసుక్రీస్తు ప్రభువు చేసిన త్యాగాన్ని స్మరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సునీల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మధు, శాంసన్ మధు సుధాకర్ మదన్ కుమార్, జయ కుమార్, యూత్ సెక్రెటరీ వినయ్ రాజు, ఫిలిప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : గుడ్‌ఫ్రైడే సందర్భంగా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న సిఎస్ఐ చర్చిలో చర్చి ఫాదర్ రేవా కాంతా రావు భక్తులకు ఏసుక్రీస్తు గురించి అర్థమయ్యే రీతిలో బోధించారు. సమాజంలో ఒకరి పట్ల వివక్షత లేని జీవితం జీవించాలని అదే ఏసుక్రీస్తు మార్గమన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, మండల మాజీ ఉపాధ్యక్షులు మాణిక్యం, సంసోన్ అనుదీప్, ప్రశాంత్, ప్రసన్న కుమార్, కృపావరం, సంఘం సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



బస్టాండ్ ఆవరణలో మొక్కల పెంపకం అభినందనీయం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

హరితహారంలో భాగంగా ఖేడ్‌లోని మంగల్‌పేట్ బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్, చైర్మెన్, ఆజీ, మున్సిపల్ సిబ్బంది కృషితో చేపట్టిన మొక్కల పెంపకం అభినందనీయమని ఖేడ్ ఆర్టీసీ డి.ఎం మల్లేషయ్య అన్నారు. ఈ సందర్భంగా వారికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఏఎంటి ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండు, కార్గో కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం సరికాదు

నవతెలంగాణ-జోగిపేట

రాజకీయాల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పదో తరగతి పరీక్షా పేపర్‌ను లీక్ చేయించడం సరికాదని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల లబ్ధి కోసం పదవ తరగతి విద్యార్థుల పేపర్ లీక్ చేపించడం చాలా దుర్మార్గమన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రాష్ట్రంలో ఉన్న ప్రజల్ని తమ వైపు తిప్పుకోవడం కోసం ఇలా పేపర్ లీక్ చేయించడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో బీజేపీ వచ్చిన తర్వాత విద్యార్థుల మీద దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. పేపర్ లీక్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, ఉదయ్ కుమార్, మహేష్, జ్ఞానేశ్వర్, దుర్గాప్రసాద్, రాహుల్ రెడ్డి, సచిన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలనీలకు మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతి ఒక్కరికి సురక్షితమైన మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించే విధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలోని పిఎస్ఆర్ కాలనీలో రూ.88 లక్షలు, రామేశ్వరం బండ గ్రామ పరిధిలోని జిహెచ్ఎంసి కాలనీలో రూ.43 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులను స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ.. ప్రజలు రక్షిత మంచినీరు పొందటం ప్రాథమిక హక్కు అని.. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం మిషన్ భగీరథ మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఇప్పటికే మిషన్ భగీరథ మంచినీరు అందిస్తున్నామని, నూతన కాలనీలకు సైతం అందించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలి పారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చులు అంతిరెడ్డి గారి ధరణి అంతిరెడ్డి, నర్సింహులు, ఎంపీ టీసీ వనెమ్మ, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, రామ చంద్రా రెడ్డి, బండి శంకర్, గ్రామీణ నీటిపారుల శాఖ డీఈ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ క్రీడలకు భేల్ క్రీడాకారులు





నవతెలంగాణ-రామచంద్రాపురం

గ్రాస్ రూట్ హాకీ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని సోలన్ నగరంలో ఏప్రిల్ 7 నుండి 9 వరకు మూడ్రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి అండర్ 13 హాకీ టోర్నమెంట్‌లో రామచంద్రాపురంలోని భేల్ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. మొట్టమొదటి సారిగా జాతీయస్థాయి అండర్ 13 మెగా టోర్నమెంట్ గ్రాస్ రూట్ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని సోలన్ నగరంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భేల్ ప్రాంతానికి చెందిన సీనియర్ హాకీ అసోసియేషన్ సభ్యులు మరియు కోచ్ సాయికుమార్ ఆధ్వర్యంలో 9 మంది క్రీడాకారులు ఈ మెగా టోర్నమెంట్లో పాల్గొంటున్నారు. బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో ఈ క్రీడలను నిర్వహిస్తున్నారు. హాకీ క్రీడను దేశవ్యాప్తంగా అభివృద్ధి పరిచేందుకు గ్రాస్‌రూట్ సంస్థ దేశంలోని అన్ని రాష్ట్రాలలో విద్యార్థుల ప్రతిభను పైకి తీసుకువచ్చి హాకీ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తు న్నారు. టీమ్ మేనేజర్ వాసుదేవ్, భేల్ ప్రాంతం నుండి క్రీ డాకారులు హృదయ్ వీర్, కౌశిక్, సాయి నిషాంత్, మంజీ త్, ముజమ్మిల్, ప్రసాద్, భావన, నిఖిత, తరంజీత్ కౌర్ పాల్గొంటున్నారు.



ఎమ్మెల్యే తన వ్యాక్యలను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మూడ్రోజుల క్రితం ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పైన అనుచిత వ్యాఖ్యలు చేశారని.. వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ.. నీలం మధు ముదిరాజ్‌ను ఉద్దేశించి 'కలలు కనవద్దు' అని ఎమ్మెల్యే అనడం విడ్డూరంగా ఉన్నదన్నారు. కలలు కనండి, వాటిని స్వార్థకం చేసుకోండి అని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించారని వారు గుర్తు చేశారు. కలలు కనే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరికి ఉందన్నారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌ను వాడు అనడం సర్పంచ్‌ల వ్యవస్థనే కించపరిచే విధంగా ఉందన్నారు. నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా తనకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఒక బీసీ నాయకుడిని చిన్న చూపు చూసి మాట్లాడడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి మధుసూదన్, పాండు కురుమ, రవి చారి, బాలకృష్ణ, గ్యారల మల్లేష్, మహేష్ ముదిరాజ్, శ్రీనివాస్, శివ, వెంకటేష్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

- సామాజిక చైతన్యం కోసమే పూలే-అంబేద్కర్ సందేశ్ యాత్రలు
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్
- నారాయణఖేడ్‌లో యాత్ర ప్రారంభం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పూలే, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, మనువాదాన్ని మట్టు పెట్టేందుకు ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో శుక్రవారం పూలే-అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రను మాణిక్ ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయాలు సాధనకు యువత నడుం బిగించాలన్నారు. కాగా ఈ యాత్ర ద్వారా భారత రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన ప్రాధాన్యతను వివరిస్తామ న్నారు. ప్రస్తుత కేంద్ర బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని సూత్రాలను తొలగిస్తున్నదన్నారు. దేశంలో అత్యధికంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే దళిత, గిరిజనులు మైనార్టీలపైన దాడులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ రిజర్వేషన్లు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై మనువాదులు దాడులు చేస్తున్నారన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తేవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యాంగం కాపాడుకోవ డానికి, మనువాదాన్ని మట్టుపెట్టడానికి మహా ఉద్యమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొఠారి నరసింహులు, సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు గణపతి నాయకులు రాజ్‌కుమార్, సంజీవ్, పొట్టి ప్రవీణ్, శ్రీనివాస్, రాజాశేఖర్, హరిపాల్, సంగయ్య, శంకర్, రాము, తుకారం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఈనెల 10న ఝరాసంగం మండల కేంద్రంలో 16 గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కోసం మండలంలోని బర్దిపూర్‌లో శుక్రవారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని.. ముందుగా గ్రామ సమ స్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెండో విడత భూసేకరణ నిలిపివేయాలని, సర్వేనెంబర్ 72 ఇనామ్ భూములకు శాశ్వత పట్టాలు ఇప్పించాలని, రైతు రుణమాఫీ చేయాలని, ఇల్లు లేని వారికి ఇండ్ల పట్టాలు ఇప్పిం చాలని వారు ఎమ్మెల్యేతో విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశమంతా కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నదని.. ఇప్పుడున్న పరిస్థితులలో కేసీఆర్ నాయకత్వం ఎంతో అవసరమన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. 10న జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, సర్పంచ్ శివలక్ష్మి కృష్ణ, పొట్టి పల్లి ఎంపీటీసీ రాజు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రమేష్ పాటిల్, మచునూర్ మాజీ సర్పంచ్ వెంకటేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోవిందరాజుపల్లిలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని గోవిందరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు శివశంకర్‌రావు శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు ఎక్కువగా ఉన్నందున.. వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత రాజు, గమ్యం ఫౌండేషన్ చైర్పర్సన్ బక్కన్న గారి సురేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-న్యాల్‌కల్

పేద ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి హద్నూర్ రాజ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న పేదలను సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటున్నదన్నారు. ఈ నేపథ్యంలో హద్నూర్ గ్రామానికి చెందిన మల్లేష్‌కు రూ.41,000, గౌస్‌కు రూ.18,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరవ్వగా.. సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ ఎం.ప్రవీణ్ కుమార్, ఉప్ప సర్పంచ్ షబ్బీర్ ఖాన్, మునిరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాత ఆలయ నిర్మాణానికి రూ.పదివేల విరాళం

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామపంచాయతీ జగ్గయ్య తాండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్, దుర్గామాత ఆలయ నిర్మాణానికి శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు లకావత్ రమేష్ నాయక్ తనవంతు సహాయంగా పదివేల విరాళాన్ని ఆలయ నిర్వాపకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గన్య మహారాజ్, హనుమంతు, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ మపంచాయతీల సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని దంతాన్‌పల్లి, శాభాష్‌పల్లిలకు ఉత్తమ పంచా యతీలుగా అవార్డులు రావడంతో.. శుక్రవారం శివంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా దంతాన్ పల్లి సర్పంచ్ దుర్గేష్, శభాష్ పల్లి సర్పంచ్ పార్వతి సత్యంలను, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్ సాయినాథ్, ప్రశాంత్ గౌడ్ ,వార్డు సభ్యులు ఉస్మాన్, బాలేష్ మల్లేష్, నరేష్, సంతోష్, తదితరులు ఉన్నారు.



ఆంజనేయస్వామి ఆలయంలో గోపూజ

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున గోపూజ నిర్వహించారు. గ్రామ ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు. అనంతరం సర్పంచ్ల ఫోరం అధక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ బాగుండాలని.. పాడిపంట బాగుండాలని కోరారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి, ముది రాజ్ సంఘం అధ్యక్షుడు గొట్టం దశరథ్, ఈశ్వరయ్య, వినోద్ రెడ్డి, రఘుపతి పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.10వేల విరాళం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సాయంగా పదివేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, రత్నాపూర్ ఉపసర్పంచ్ కిషన్, నాయకులు అశోక్, దావూద్, ఖదీర్, త్రినేష్, మహేష్ యాదవ్ ,హరీష్ ,సందీప్, అంబేద్కర్ సంఘం సభ్యులు నర్సింలు, బిక్షపతి తదితరులున్నారు.



గుండెపోటుతో యువకుడు మృతి

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజక్‌పల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి ఎల్లం (20) గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి తల్లి లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి అందరూ కలిసి భోజనం చేసిన తర్వాత ఎల్లం నిద్రకు ఉపక్రమించాడు. కాగా తెలవారుజామున లేచేసరికి అతడు మృతి చెంది ఉన్నాడని లక్ష్మి కన్నీటి పర్యంతం అయింది.ఒక్కగాను ఒక్క కొడుకు మృతితో ఆ తల్లి రోదన అందరినీ కలిచివేసింది.



అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలీఘనపూర్

అప్పుల బాధ తాళలేక ఈనెల ఐదో తారీఖున పురుగుల మందు తాగిన ఓ యువకుడు శుక్రవారం మృతి చెందాడు. హవేలీ ఘనపూర్ ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జక్కన్నపేట గ్రామానికి చెందిన శీల నాగరాజు (30) అప్పుల బాధ భరించలేక ఈ నెల ఐదో తారీఖున ఉదయం పూట పురుగుల మందు తాగాడు. గమనించిన అతడి కూతురు చైత్ర కుటుంబ సభ్యులకు తెలుపగా మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటినుంచి చికిత్స పొందుతూ నాగరాజు శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య సావిత్రి, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.



ఐపీఎల్ బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి దుబ్బాక సర్కిల్ పరిధిలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం దుబ్బాక సీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నేడు దేశాన్ని ఊపేస్తున్న ఐపీఎల్ క్రికెట్ ఫీవర్లో చాలామంది యువత బెట్టింగ్లకు పాల్పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. తేలికగ్గా డబ్బులను సంపాదించాలని ఆశతో యువత అప్పులు చేసి, బెట్టింగ్లకు పాల్పడుతూ, డబ్బులు నష్టపోయి, జీవితాలను చిన్న బిన్నం చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా, ఎక్కడైనా ఐపీఎల్ బెట్టింగ్లకు పాల్పడుతున్న, బెట్టింగ్లు నిర్వహిస్తున్న వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.

నేడు హుస్నాబాద్‌లో నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హైదరాబాద్‌లో దేశ ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను నిరసిస్తూ శనివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని హుస్నాబాద్ సీపీఐ మండల కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ అన్నారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేయాలని సీపీఐ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

మా కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టింది మెదక్

- మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మెన్ మైనంపల్లి డా.రోహిత్

నవతెలంగాణ-మెదక్ రూరల్/టౌన్

'మా కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టింది మెదక్ ప్రాంత వాసులు.. కాబట్టి ఇక్కడ ప్రజల అభ్యున్నతికి నా ఎల్లవేళలా కృషి చేస్తా' అని మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మెన్ మైనంపల్లి డా.రోహిత్ అన్నారు. శుక్రవారం ఆయన మెదక్ పట్టణానికి విచ్చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఆయనకు మైనంపల్లి సేవా సమితి, రోహిత్ యువసేన, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మెదక్ మండల పరిధిలోని రాజ్‌పల్లి శివారు నుంచి భారీగా బైక్ ర్యాలీగా వచ్చి.. బాణా సంచాలు కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. రోహిత్ రాకతో మెదక్ పట్టణం మొత్తం ఫ్లెక్సీలు, జెండాలతో గులాబీ మయంగా మారింది. ఈ సందర్భంగా డా.రోహిత్ మొదటగా పట్టణంలోని శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేశారు. తర్వాత వేంకటేశ్వర స్వామి, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి బాలాజీ గార్డెన్‌లో రంజాన్ పండుగ సందర్భంగా 720 మంది ముస్లిం సోదరి సోదరులకు తోఫా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ



కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టింది మెదక్ ప్రాంత వాసులే అని గుర్తు చేశారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. మైనంపల్లి సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సేవలు మెదక్ ప్రజలు మరువలేరని కొనియాడారు. ఆయన బాటలోనే మెదక్ ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు దక్కిందన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి బాణసంచా పేల్చారు.

ప్రభుత్వాస్పత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యం?

నవతెలంగాణ-మెదక్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది రోగులను పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కోటగిరి ప్రవీణ్ ఆరోపించారు. శుక్రవారం ఆసుపత్రికి వెళ్లగా వైద్యులెవరూ అందుబాటులో లేరని.. ఈ విషయమై డీఎంఅండ్‌హెచ్ఓను సంప్రదించినా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ప్రవీణ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి నిరుపేదలే వస్తారని.. అయితే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎల్లవేళలా వైద్యులు అందుబాటులో ఉండాల్సినప్పటికీ..



అలా జరగడం లేదని ఆరోపించారు. శుక్రవారం తాను ఆసుపత్రికి వెళ్లగా.. వైద్యులు అందుబాటులో లేరన్నారు. అంతేకాకుండా ఓపీ రాసేందుకు కూడా సిబ్బంది లేరన్నారు. వైద్యులు అందుబాటులో లేకపో వడం ఏమిటని అడుగుతుండగా.. యూనిఫామ్‌లో లేని ఓ కానిస్టేబుల్ తమ పట్ల దురుసుగా ప్రవర్తించాడన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ఇంత నిర్లక్ష్యంగా ఉన్నటువంటి డీఎంఅండ్‌హెచ్ఓ, వైద్యులు, సిబ్బంది, సదరు కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కోరారు. లేనియెడల ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

బీఎస్పీ పార్టీని మరింత బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ)ని చేగుంట మండలంలో మరింత బలోపేతం చేస్తామని ఆ పార్టీ మండలాధ్యక్షులు టప్ప భానుచందర్ అన్నారు. మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేశామని, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమన్నారు. జనాభా దామాషా ప్రకారం బీఎస్పీ టికెట్లు కేటాయిస్తుందని, ఇటువంటి ప్రకటన చేసే దమ్ము కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఉన్నదా అని ప్రశ్నించారు. బహుజన బిడ్డల జీవితాలతో బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయన్నారు. ఈ రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపాయని టీఎస్పీఎస్సీ పేపర్ లీకు ఘటన పదవ తరగతి పేపర్ లీకు ఘటనలో బీజేపీ, బీఆర్ఎస్ పెద్దలు ఉన్నారన్నారు. బండి సంజయ్ అరెస్ట్ అంతా ఒక బూటకం అని.. కావాలనే ఈ రెండు పార్టీలు డ్రామాలు చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌ను అన్ని ఆధారాలతో అరెస్టు చేసి ఉంటే.. ఆయన పై పీడీ యాక్ట్ ప్రయోగిం చాల ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అలంబి స్తున్న ఈ రెండు పార్టీలకు ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

- ఆయన్ను ఎంపీ పదవి నుంచి తొలగించాలి
- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-మెదక్‌టౌన్

పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ ముఖ్యపాత్ర వహించారని.. ఆయన్ను వెంటనే ఎంపీ పదవి నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా టౌన్ బాధ్యులు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీలో బండి సంజయ్ కీలకంగా వ్యవహరించారని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ జరిగినా.. ఎస్ఎస్‌సీ పేపర్ లీకేజ్ చేయడం చాలా సిగ్గుచేటన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీలో ప్రధాన పాత్ర వహించిన బండి సంజయ్‌ను అరెస్టైన మొదటిరోజే విడుదల కావడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. పదవ తరగతి పిల్లల జీవితాలతో ఆడుకుంటున్న బండి సంజయ్ ని అలాగే ఎస్ఎస్సి పేపర్ లీకేజ్ వెనుక ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను ఎంపీ పదవి నుండి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

శీతల పానీయాలు మానండి.. సహజ పానీయాలు సేవించండి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ సమీకృత మార్కెట్ వద్ద సాయంత్రం 4:30 గంటలకు జెవీవీ ఆధ్వర్యంలో 'శీతల పానీయాలు మానండి – సహజ పానీ యాలు సేవించండి' అనే నినాదంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టి కరపత్రాలు పంపిణి చేసినట్టు రాష్ట్ర కార్యదర్శి పి. నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు శీతల పానీయాల సేవించడం వలన ప్రజారోగ్యము దెబ్బతిం టుందన్నారు. ప్రజలు సహజ పానీయాలు మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పళ్ళ రసాలు, రాగి అంబలి, గంజితో షర్బత్, చెరుకు రసం తాగాలన్నారు. అదేవిధంగా జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం మాట్లాడుతూ.. ఈ శీతల పానీయాలను ఎట్టి పరిస్థితుల్లో పిల్లలకు తాగించకూడదని అలా తాగించినట్లయితే వారికి జీర్ణ సంబంధిత వ్యాధులు తొందరగా వచ్చే అవకాశం ఉందన్నారు. చిన్నప్పటినుండి పిల్లలకి సహజ పానీయాలు అలవాటు చేయాలి అని అన్నారు. ఈ



కార్యక్రమంలో గజ్వేల్ జెవీవీ బాధ్యులు వి .శ్రీనివాస్ ఉపాధ్యాయులు స్వామి, సురేష్, సంతోష్ మరియు స్థానిక మార్కెట్ మహిళా పళ్ళ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతూ.. గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

క్రికెట్ ఆడుతూనే గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలి వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన హుస్నాబాద్‌లో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేఎంఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో.. సుందరగిరి టీం తరఫున చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు (37) ఆడుతున్నాడు. అయితే శుక్రవారం గొల్లకుంట వర్సెస్ సుందరగిరి మ్యాచ్ జరిగింది. గొల్లకుంట టీం బ్యాటింగ్ చేస్తుండగా.. సుందరగిరి టీం ఫీల్డింగ్ ఎంచుకుంది. కాగా శనిగరం ఆంజనేయులు రెండో ఓవర్, నాలుగో ఓవరు బౌలింగ్ వేశాడు. ఎనిమిదో ఓవర్ మ్యాచ్ జరుగుతుండగా ఫీల్డింగ్ చేస్తున్న ఆంజనేయులు గ్రౌండ్‌లోనే కుప్పకూలిపోయాడు. క్రీడాకారులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు డాక్టర్‌లు నిర్ధారించారు. అప్పటివరకూ తమతో ఆడిన స్నేహితుడు ఒక్కసారిగా మృతి చెందడంతో తోటి మిత్రులు, క్రీడాకారులు విషాదంలో మునిగిపోయారు. మృతి చెందిన ఆంజనేయులు కుటుంబాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మెదక్ ఎంపీ



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షలను మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం విరమింప చేశారు. చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలోముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్న మతాలు, కులాలు, వర్గాల కలయిక అని, భిన్నత్వంలో ఏకత్వం సాధించడం మన దేశ గొప్పదనమన్నారు. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షల్లో పాల్గొంటారని, పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తున్నాయన్నారు. 'పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే, దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుందన్నారు. పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసి లు కవిత విశ్వేశ్వర్, గణేష్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ జింక చేగుంట మండల మైనార్టీ అధ్యక్షులు ఆలీ, శ్రీనివాస్, ఉప సర్పంచ్ భాగ్య, లతీఫ్, హవాజ్, బబ్బు పటేల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ 'మాఫియాల ప్రభుత్వం'

- హల్దీవాగు ఇసుకను తోడేస్తున్న కాంట్రాక్టర్లు
- వత్తాసు పలుకుతున్న రెవెన్యూ, ఫారెస్ట్, పోలీస్ సిబ్బంది
- బీజేపీ రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-కొల్చారం

ఇసుక, మైనింగ్, భూ అక్రమణలు లాంటి మాఫియాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం 'మాఫియాల ప్రభుత్వం' అయిందని బీజేపీ రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ మురళీధర్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం కొల్చారం మండలం కొంగోడు హల్దీవాగులో జెసిబిల సహాయంతో ట్రిప్పర్లపై జరుగుతున్న ఇసుక రవాణను బీజేపీ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మురళీధర్ యాదవ్ విలేకరులతో మాట్లాడారు. రాత్రి, పగలు తేడా లేకుండా అనుమతుల పేరుతో ఇసుక అక్రమ రవాణా కొల్చారం మండలంలో జోరుగా కొనసాగుతున్నదని ఆరోపించారు. సామాన్యులు గృహ నిర్మాణాలు చేపట్టుకోవాలంటే అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని.. కాంట్రాక్టర్లకు మాత్రం అనుమతులు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ శాఖల అధికారులు కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతుల ప్రకారం హల్దీ వాగులో ఇసుకను మూడు ఫీట్ల మేర మాత్రమే తీయాల్సి ఉండగా.. అనుమతులకు మించి తొమ్మిది ఫీట్ల మేర దోచుకుపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఇసుక దోపిడీ వల్ల హల్దీ వాగులో భూగర్భ జలాలు అడుగంటిపోయి పచ్చని పంటలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుపడుతున్న గ్రామస్తులకు పోలీసు యంత్రాంగం హెచ్చరికలు జారీ చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు దయాకర్ గౌడ్, పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచ్చురాజపల్లి. నిజాంపేట గ్రామాల్లో గల చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెర్మోనూ చర్చిలో పాస్టర్ ఐజాక్ రాజు, నిజాంపేట ఇండిపెండెన్స్ చర్చిలో పాస్టర్ కాంతి రాజు సిస్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఆరాధన పాటలతో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్త మానవాళి చేసిన పాపాల కోసం యేసుక్రీస్తు సిలువపై ప్రాణాలు అర్పించారన్నారు. తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచాడన్నారు. పొరుగు వారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమి పై జీవించిన రోజుల్లో బోధనలు చేసిన వారే జీసస్ అని అన్నారు. ఈ వేడుకలో పెద్దలు దావీదు రాజు, బండారి రాజు, బండారి పావుల్, బండారి యోహాన్, బండారి చంద్రకళ, అనిత, సరోజ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : చేగుంట మండల కేంద్రంలో ఐటీసీ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందిరానికి అంటుకట్టుబడిన ఉన్న పలు గ్రామాల తిమ్మయపల్లి, బి. కొండాపూర్, పెద్ద శివనూర్, చిన్న శివనూర్, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని శుభ శుక్రవారం ఏసుక్రీస్తు కల్వరి సిలువలో పలికిన ఏడు మాటలు గురించి మందిరంలో ఉన్న యవనస్తులు ఒక్కో మాట గురించి ఒకరు వివరించారు. అనంతరం పాస్టర్ ప్రభుదాస్ యేసు ప్రభువుకు సంబంధించి పలు విషయాలను బోధించారు. ఈ ప్రార్థన కూడికలలో ఐటసి చర్చి సంఘ పెద్దలు, సంసోన్, సుధాకర్, మోహన్, లక్ష్మణ్,, గోపి. పలు గ్రామాల యవనస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలి రావాలి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు(శనివారం) హైదరాబాదులో వందే భారత్ రైల్వే ఎక్స్ప్రెషన్ ప్రారంభించడానికి వస్తున్నారని బీజేపీ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రూ.11 వేల కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఎలాంటి నిధులు కేటాయించడం లేదని మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి భారతదేశానికి చేపడుతున్న అభివృద్ధిని చూసి ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. కాగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్‌కు స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాల్ రెడ్డి, నాగరాజ్, చంద్రయ్య, కృష్ణ, మహేందర్ తదితరులు ఉన్నారు.



పెద్దశంకరంపేట : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా నేడు హైదరాబాదులో వందే భారత్ రైల్వే ఎక్స్‌ప్రెస్ ప్రారంభ కార్యక్రమాన్ని కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ పెద్ద శంకరంపేట మండల అధ్యక్షులు కోణం విట్టల్ కోరారు. శుక్రవారం పేటలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అధికమొత్తంలో నిధులు కేటాయిస్తున్నా.. బీఆర్ఎస్ నాయకులు మాత్రం కేటాయించడం లేదని చెబుతున్నారని.. ఇది సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా.. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎల్లంకి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఎల్లంకి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సమ్మర్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లంకి డిగ్రీ కళాశాల విద్యార్థులు లింగాపూర్ గ్రామంలోని పుల్లె ప్రకృతి వనంలో 100 మొక్కలు నాటారు. గ్రామంలో రోడ్లు ఉడ్చి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అశోక్ కుమార్, అకాడమీ ప్రిన్సిపాల్ సందీప్‌కుమార్, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సోమలింగం, అధ్యాపకులు భూమేష్ ,జానీ, హరికృష్ణ, జ్యోతి, శైలజ, గ్రామ సర్పంచ్ ఉప్పలపు అశోక్, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్ గుప్తా ,వార్డు మెంబర్లు పెంటమ్మ ,అమృత, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, పాండు, విద్యార్థులు పాల్గొన్నారు.



10న కల్యాణలక్ష్మి, షాదీయుబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



మనోహరాబాద్ మండలంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం స్థానిక శుభం ఫంక్షన్ హాలులో ఉంటుందని తహశీల్దార్ భిక్షపతి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండంలో మొత్తం 60 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద మంజూరైనట్టు తెలిపారు. లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, మండల ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, వైస్ ఎంపీపీ యంజాల విటల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డిలతో పాటు ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లతో పాటు గ్రామాల ప్రజాప్రతినిధులు హజరైతున్నట్టు తెలిపారు. లబ్దిదారులు హజరై చెక్కులను పొందాలని తహశీల్దార్ భిక్షపతి తెలిపారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వానం

నవతెలంగాణ దుబ్బాక రూరల్



దుబ్బాక మండలంలోని పెద్ద చీకోడ్ గ్రామంలో ఈనెల 21, 22 తేదీల్లో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహెూత్సవం జరగనుంది. ఐతే ఈ ఉత్సవానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను శుక్రవారం పెద్ద చికోడ్ ముదిరాజ్ సంఘం నాయకులు అందజేశారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవానికి వస్తానని ఎంపీ మాట ఇచ్చారని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. వారి వెంట గ్రామ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, జడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, సంఘం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

బండిని బర్తరఫ్ చేయాల్సిందే

నవతెలంగాణ దౌల్తాబాద్



విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను వెంటనే బీజేపీ అధ్యక్ష పదవి నుండి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే బండి సంజయ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేనిప క్షంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి నూకలు చెల్లవు అన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి లో ఉండి విద్యార్థుల జీవితాలతో ఆడుకునే వారిని తొలగించాలని తీవ్రంగా ఖండించారు. అదే విధంగా ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగరాదని ఆయన అన్నారు.

రెడ్డి జేఏసీ నాయకుల ప్రశంసలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాభివృద్ధికి స్థానికుడు ఐలేని శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ సాగు భూమి నుండి తాత నానమ్మ జ్ఞాపకార్థం సుమారు 30 గుంటల భూమిని విరాళాలంగా అందజేయడం, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ గా నియామకమవ్వడం అభినందనీయమని శుక్రవారం జేఏసీ నాయకులు ప్రశంసించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి దంపతులను శాలువా కప్పి సన్మానించారు.జిల్లా, మండల రెడ్డి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

20 మంది యువకులకు షూ పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఘణపూర్ గ్రామంలో క్రికెట్ ఆడే 20 మంది యువకులకు బీఆర్ఎస్ యువ నాయకుడు, మంత్రి హరీష్ అభిమాని అనంతారం రఘుపతి (లడ్డు) శుక్రవారం షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లడ్డు మాట్లాడుతూ వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి మంచిదన్నారు.కేసీఆర్ క్రికెట్ సీజన్-3 లో క్రీడల్లో ఆడి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిని నిర్మూలిద్దాం



నవతెలంగాణ-నంగునూరు

బోధకాలు వ్యాధి నిర్మూల కోసం అందరు కలసి కట్టుగా కృషి చేయాలని గ్రామ సర్పంచ్ వంగ కుమారస్వామి అన్నారు. శుక్రవారం పాలమాకుల సబ్ సెంటర్ లో ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ఎమ్ఎల్డీపీ కిట్లు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడడం ద్వార దోమలను అరికట్టాలన్నారు. వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం మందులతో పాటు కిట్లు అందజేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓజాలు, ఏఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్తలు బాల్ లక్ష్మి, కవిత, మణేమ్మ తదితరులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

నవతెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పెన్షనర్ల అపరిష్కృత సమస్యల సాధన కోసం ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు. 10న ఉదయం 11 నుండి 1 గంట వరకు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు నిరసన దీక్ష ఉంటుందని తెలిపారు. పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన గజ్వేల్ నేతలు



నవతెలంగాణ- గజ్వేల్

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని శుక్రవారం గజ్వేల్ అంబేద్కర్ సంఘం నాయకులు సందర్శించారు. విగ్రహం అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. సందర్శించిన వారిలో అంబేద్కర్ సంఘం నాయకులు నీరుడి స్వామి. బండారు దేవేందర్. బైరం శివకుమార్. చిప్పల యాదగిరి. గాలంక శీను. నీరుడీ తిరుపతి తదితరులున్నారు.

ఇందిరాపార్కు సుందరీకరణ ఎప్పుడో?

- రూ.25 లక్షలు మంజూరైనా నేటికీ నోచుకోని అభివృద్ధి పనులు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణ నడిబొడ్డులో ఉన్న ఇంద్రపార్క్ చౌరస్తా సుంద్రీకరణ చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నా అడుగడుగునా అడ్డంకులు వస్తున్నాయి. రోడ్డు విస్తరణతో భవనాలు కొంత దెబ్బ తినే అవకాశం ఉంది. కాంగ్రెస్ నాయకుల నుండి వ్యతిరేకతతో ఇంద్ర పార్క్ చౌరస్తా సుందరీకరణ నోచుకోలేకపోతోంది. పోలీసులు అనేకసార్లు సందర్శించినా క్లారిటీ రాలేదని తెలుస్తుంది. పట్టణంలో ప్రధాన చౌరస్తా కావడం వల్ల ఇంద్ర పార్క్ చౌరస్తా సుందరీకరణ కొంత పెద్దగా ఉంటే బాగుంటుందని స్థానికులు భావిస్తున్నారు. లాభనష్టాలు పక్కకు పెడితే అభివృద్ధి ప్రదానంగా ముందుకు వెళ్లాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇంద్ర పార్క్ చౌరస్తాను సుంద్రీకరణ చేస్తే వాహనాల రాకపోకలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పోలీస్ శాఖ అధికారుల నుండి సూచనలు సలహాలు కోరుతున్నారు. పోలీస్ అధికారుల నుండి ఎలాంటి సమాచారం రాలేదు అని తెలుస్తుంది. రూ 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన పనులు ప్రారంభం కాలేకపోయాయి.. అయితే ఇంద్ర పార్క్ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహం ఉండడంతో కాంగ్రెస్ నాయకులు దివంగత ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ విగ్రహాన్ని యధా విధంగా సుంద్రీకరణ చేసిన తర్వాత అందులోనే పెట్టాలని కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే సూచించారు. ఇందిరా గాంధీ విగ్రహం తీసేసి మరో విగ్రహం ఏర్పాటు చేస్తామంటే తాము అభ్యంతరాలు చెప్పవలసి వస్తుందని మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖలకు ఇప్పటికే సూచించారు. దీంతో ఇంద్ర పార్క్ సుందరీకరణ పనులు మోక్షం ఎప్పుడు కలుగుతుందని ప్రజలు చర్చించుకోవడం కనిపిస్తుంది.

నాలుగు చోట్ల ప్రతిపాదన

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగు చోట్ల సుందరీకరణ చేయాలని మున్సిపల్ శాఖ అధికారులు, పాలకవర్గం తీర్మానం చేసింది. నిధులు సైతం మంజూరు చేసింది. ఇంద్ర పార్క్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, జగ్జీవన్ రావు చౌరస్తా, జాలిగామ ఎక్స్ రోడ్లో సుందరీకరణ చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఇప్పటికే అంబేద్కర్ చౌరస్తా, జగ్జీవన్ రావ్ చౌరస్తా సుంద్రీకరణ పనులు పూర్తయి ప్రారంభమయ్యాయి. మిగతా రెండు చోట్ల సుంద్రీకరణ పనులకు నోచుకోలేదు. ప్రతి చౌరస్తాకు 25 లక్షల చొప్పున సుంద్రీకరణకు నిధులు కేటాయించారు. మరి కొన్ని వాటిని కూడా సుందరీకరణ చౌరస్తాలుగా మార్చాలని ప్రయత్నం జరుగుతున్న ఇప్పటికే ప్రతిపాదించిన, పనులు కొన్ని ప్రారంభం కాక కాకపోవడం తో మిగతా వాటి విషయంలో ముందుకు వెళ్లడం లేదని తెలుస్తుంది.

త్వరలో ప్రారంభిస్తాం



గజ్వేల్ పట్టణంలో ఇందిరాపార్కు చౌరస్తా సుందరీకరణ పనులను వెంటనే ప్రారంభించాలని దానికి సంబంధించిన డిజైన్ తయారు చేయాలని సూచించాం. రూ 25 లక్షలు నిధులు కేటాయించామని, టెండర్లు కూడా పూర్తయ్యాయి. ముందు అనుకున్నట్లే సుందరీకరణ పనులకు ఎక్కడ అభ్యంతరాలు లేవు. అందరి సహకారం తీసుకుంటున్నాం. ఇక్కడ మిషన్ భగీరథ ప్లాంట్ డిజైన్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. మిగతా చోట్ల కూడా పనులు ప్రారంభిస్తాం. ఇంద్ర పార్క్ చౌరస్తాను రోడ్డు మధ్యలోకి తీసుకురావడానికి ప్రయత్నం జరుగుతుంది.

- రాజమౌళి, మున్సిపల్ చైర్మన్

ఇంద్రమ్మ విగ్రహం యథావిధిగా ఉండాలి



గజ్వేల్ పట్టణంలో ఇందిరాపార్కు చౌరస్తా లో ఇంద్ర గాంధీ విగ్రహం యధా విధంగా ఉండాలని కోరుతున్నాం. సుందరీకరణ పేరిట ఇందిరా గాంధీ విగ్రహం తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తాం. దశాబ్ద కాలంగా ఇంద్రమ్మ చౌరస్తా గా పేరు ఉంది. ఆ పేరును అదేవిధంగా కొనసాగించాలి.

- సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు

బంధుత్వాలకు బంధమేసిన బలగం



- బేగంపేటలో బలగం చిత్రం ప్రదర్శన
- కంటతడి పెట్టిన గ్రామస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి

జబర్దస్త్ వేణు దర్శకత్వంలో రూపొందించిన బలగం చిత్రం మానవ జీవితంతో ముడిపడి ఉన్న బంధుత్వాలకు బంధమేసిందని ఎంపీటీసీ పోతిరెడ్డి స్రవంతి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి మండల పరిధిలోని బేగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ వద్ద అయ్యప్ప ట్రేడర్స్ ఆధ్వర్యంలో బలగం చిత్రాన్ని ప్రదర్శించారు. గ్రామస్తులు చిత్ర ప్రదర్శనను తిలకిస్తూ ఆద్యంతం కన్నీటి పర్యవంతమయ్యారు. ప్రతి ఒక్కరూ మానవత బందుత్వాలను గౌరవంగా కొనసాగించినప్పుడే సమా జంలో సరైన గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ సంజీవ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులపై అగౌరవంగా వ్యవహరించడంతో ఏర్పడిన కలహాలు సమాజంలో ఎంతటి పరిస్థాతులకు దారితీస్తాయో ..వాటి వల్ల అనుభవించే క్షోభ దుర్భరంగా ఉంటుందో కల్లకు కట్టినట్టు దర్శకుడు వేణు తెరకెక్కించడం అభినం దనీయమని అయ్యప్ప ట్రేడర్ యాజమాని పోతిరెడ్డి మధుసూధన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

సీఎం సహాయనిది చెక్కు అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని బిజీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన కృష్ణమూర్తి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగ అధికంగా డబ్బులు ఖర్చు అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి , గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి గార్ల చొరవతో రూ.18 వేలు మంజూరు అయ్యాయి .ప్రభుత్వం తరుపున విడుదలైన శుక్రవారం జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ,చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ స్థానిక సర్పంచ్ మంజుల రమేష్ తో కలిసి బాధితునికి అందించారు. అందించిన వారిలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ , గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెక్కల నరేష్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోకల బాబు, ఉపాధ్యక్షులు చెక్కల రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేశం నాయకులు చెక్కల కరుణాకర్, రాజు, రఘుపాల్, గణేష్, శీను , వెంకటేష్ కృష్ణ మల్లేష్, నరేష్, భాను ఉన్నారు.

విద్యార్థులతో రాజకీయమా



నవతెలంగాణ- గజ్వేల్

టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కి పాల్పడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేసీఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి సంకల్పించారని రైతు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్దల జీవితాలను అడ్డం పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతూ తమ ఉనికిని కాపాడుకోవడానికి చిల్లర వేషాలు వేస్తున్న బండి సంజయ్ కి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. గతంలో కూడా మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి విద్యార్థులు చదువులు పక్కనపెట్టి ఉద్యోగాలు పక్కన పెట్టి బిజెపి జెండా పట్టుకొని కులం మతాన్ని రెచ్చగొట్టాలని చెప్పి మాట్లాడడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఒక పార్లమెంటు సభ్యుడిగా జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న వ్యక్తి ఇంత దిగజారిపోయి రాజకీయాల చేయడం చూస్తూ ఉంటే అధికారమే పరమావధి అనే చందంగా తయారైందన్నారు. బిజెపి తీరు పేపర్ లీకేజీ బిజెపి వాళ్ల చేసి అది బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి రుద్దడానికి నానా ప్రయత్నాలు చేశారన్నారు. అది అడ్డం తిరగడంతో కల్లు తాగిన కోతుల్లాగా తలా తోక లేని విధంగా మాట్లాడుతున్న బిజెపి నాయకులు ఇప్పటికైనా చిల్లర వేషాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చే తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బిజెపి చేస్తున్న అరాచక రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న కేసీఆర్ బిజెపి నాయకులేమో అవినీతి కులం మతం పేరుతో రాజకీయాలు చేస్తు రాజకీయం పదం కడుపుకుంటున్న బిజెపి నాయకులు ఇలాగే చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కరుణాకర్ ,స్వామి, నరసింహులు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



నవతెలంగాణ - దౌల్తాబాద్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని నాలుగవ అంగన్వాడీ పాఠశాలలో శుక్రవారం ర్యాలీని నిర్వహించారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్స్ శ్రీనివాస్, లక్ష్మి స్థానిక విలేకరుల సమావేశంలో వారు వేరు వేరు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకొని వాటికి సంబంధించిన మాత్రలను వాడాలని వారు తెలిపారు . అదే మాదిరిగా ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆరోగ్య అలవాట్లపై ప్రతిరోజు బాలింతలకు, గర్భవతులకు చైతన్య పరిచే కార్యక్రమాలు శాఖ చేపడుతూ గర్భతులను బాలింతలను బరువులను తీసి తక్కువ ఉన్నవారికి ఆహార అలవాట్లను నేర్పడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఆహార పదార్థాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చి మాత్రలపై ప్రజలు చిన్నచూపు చూడరాదు అన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం నాగరాణి, ఎం ఎల్ హెచ్ పి మమత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ప్రతిభ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అత్మీయ బంధాలకు నిర్వచనం బలగం



నవతెలంగాణ-మర్కుక్

అత్మీయ బంధాలకు నిర్వచనం బలగం సినిమా అని అంగడి కిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ అన్నారు. గురువారం రాత్రి సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ అధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆద్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ విలువలు మరిచి, స్వార్థలతో, ద్వేశాలతో చిన్న చిన్న గొడవలకు దూరం అవుతున్న బంధాలకు కనువిప్పుకలిగిస్తుంది బలగం చిత్రం అన్నారు. గ్రామంలో విలువలు మరిచి దూరం అవుతున్న కుటుంబాలు ఈ సినిమా చూస్తే కలువలనే ఆలోచన వస్తాదన్నారు. బలగం సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చివరి 15 నిమిషాలు కన్నీటి పర్యంతం అయ్యారు.

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- మెదక్ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గజ్వేల్ మండలం శ్రీగిరి పల్లి గ్రామానికి చెందిన పొట్ట మహర్షి కి రూ.39 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తూ,అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తూ దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని నిరుపేదల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పేదల కోసం పథకాలు తీసుకురాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ రావు



నవతెలంగాణ - సిద్దిపేట

హెల్త్ ఫర్ ఆల్... ఆరోగ్యమే మహాభాగ్యమని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ రావు అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా సిద్దిపేట ఐఎంఏ - సమర్పణ దివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మంచి ఆహారం తీసుకోవాలని , జంక్ ఫుడ్ , మందు లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ప్రజలను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సతీష్, శ్రీనివాస్ ,రవికాంత్, భాస్కర్, భీమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల తలంబ్రాలు ఇంట్లో ఉంటే అష్టైశ్వర్యాలు



నవతెలంగాణ-నంగునూరు

సీతారాముల కల్యాణ తలంబ్రాలు ఇంట్లో పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆర్టీసీ సిబ్బంది మురళి అన్నారు. నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగిన సీతారాముల కల్యాణ మహెూత్సవ తలంబ్రాలను ఆన్ లైన్ ఆర్టీసీ ద్వారా గ్రామస్తులు 146 మంది సీతారాముల తలంబ్రాలను ఒక్కొక్కరికి 116 రూపాయల చొప్పున బుక్ చేసుకున్నారు. శుక్రవారం ఆర్టీసీ సిబ్బంది భావన్నపల్లి మురళి, గాండ్ల బాలయ్య తలంబ్రాలు తీసుకువచ్చి పాలమాకులలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పూజారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దుర్గయ్య, రామానుజన్ వేల్పుల ఐలయ్య రేపాక రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, పంగ రవి, గాండ్ల సంతోష్, ఓజాల్, కొండపర్తి సంతోష్ కుమార్, గుండెల్లి రాజు, పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి



నవతెలంగాణ- గజ్వేల్

రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో లక్ష హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం 100 మంది హనుమాన్ భక్తులు కేసరి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ లక్ష హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రామకోటి భక్తులు, భజన మండలి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో 5రోజుల పాటు వేలాది భక్తులు పాల్గొని 1లక్ష 52వేల హనుమాన్ చాలీసాను పారాయణం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కేసరి దేవాలయ.అధ్యక్షులు నాయిని ప్రతాప్ రెడ్డి, పిచ్చయ్య, దోమకొండ శ్రీనివాస్, జయసింహ రావు, రమేష్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

యేసుక్రీస్తు జీవనం మానవాళి జీవితానికి మంచి మార్గమని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీయోన్ ఏవాంజికల్ చర్చ్ యందు నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఓరుగంటి ఆనంద్ పాల్గొని ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని సీయోను ఏవాంజికల్ చర్చ్, గుండారం, కల్లేపల్లి, బేగంపేట, లక్ష్మీపూర్, తోటపల్లి గ్రామాల్లోని చర్చీలల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలతో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని గ్రామాల పాస్టర్స్, క్రైస్తవులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - సిద్దిపేట

పట్టణం లోని 33వ వార్డులో కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్ అబ్దుల్ మొయిజ్ విశ్వనాథం దవాఖానా నుండి స్థానిక చిన్న మసీద్ వరకు సీసీ రోడ్ పనులకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. మునిసిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, మునిసిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజులతో కలిసి ఆమె పనులు ప్రారంభించారు. కార్యక్రమం లో కౌన్సిలర్ వడ్లకొండ సాయి, ఏ ఎం సి డైరెక్టర్ దరిపల్లి శ్రీనివాస్, సిద్దిపేట టౌన్ బీసీ కో ఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్, నాయకులు గోరె మియా, ములకల మల్లేశం, కాలనీ వాసులు ఫైజ్, హాజీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.